## బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డిఐ చట్టం అమలు ఆపాలని నిరసన

### - లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐ చట్టం అమలు ఆపాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సబ్ కా బీమా - సబ్ కి రక్షా 2025 చట్టం అమలు ఆపి దేశంలోకి విదేశీ బీమా కంపెనీల ప్రవేశాన్ని నిరోధించాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం కార్యాలయం ఎదుట అధ్యక్షుడు డి.శివకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో నారాయణస్వామి మాట్లాడుతూ ఎల్ఐసిలో నూతన నియామకాలకు సంబంధించి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చిందని, దాన్ని తక్షణం నిలుపుకోవాలన్నారు. ఉద్యోగంలో చేరిన తేదీతో నిమిత్తం లేకుండా సిబ్బంది అందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్‌బిఐ ఉద్యోగులకు అమలు చేసినట్టుగానే ఎల్ఐసి సిబ్బందికి పెన్షన్ అప్డేషన్ అమలు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ ద్వారా ఉన్న హక్కుల హరించుకుపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, దేశీయ ప్రభుత్వ బీమా రంగ వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో కూడా తాము ప్రతిఘటిస్తూనే ఉంటామన్నారు. ఈ సమ్మెకు వివిధ సంఘాల నాయకులు చెన్నారెడ్డి, నాగేశ్వరరెడ్డి, చౌదరి, విద్యాసాగర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు రామసుబ్బారెడ్డి, రాము, సాంబశివారెడ్డి, వెంకటపృథ్వీ, సురేష్, వినోద్‌కుమార్, భరత్, రమేష్‌బాబు, నరసింహులు, లక్ష్మీదేవి, మాధురి, రమ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన ర్యాలీ




నిరసన తెలుపుతున్న దృశ్యం

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మె సమ్మెలో భాగంగా గురువారం పెద్దవడుగూరులో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌ను తేవడం జరిగిందన్నారు. దీనివలన కార్మికులు తమ హక్కులను కోల్పోతారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు చాలా హక్కులను కోల్పోవడం జరుగుతుందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ఆపాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, జాతీయ ఉపాధి చట్టం సవరణలు రద్దు చేయాలని, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు నెలకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని, యాప్లను రద్దు చేసి ఒక్కే యాప్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సిఐటియు జిల్లా కమిటీ నాయకులు జె. సురేంద్ర, సిఐటియు మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిలేటి, చేనేత సంఘం నాయకులు సత్యనారాయణ, అంగన్‌వాడి నాయకులు నాగరాణి, ఆశ నాయకులు కామాక్షి, లక్ష్మీ, పంచాయతీ నాయకులు వీరాంజనేయులు, కంబయ్య, ఐకెపి నాయకులు శివ, చేనేత నాయకులు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు గొద్దలి రాయుడు, మల్లికార్జున. కెవిపిఎస్ నాయకులు దస్తగిరిబాబు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంక్‌కు మరమ్మతు పనులు



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

పట్టణంలోని 27వ వార్డులో వాటర్‌ట్యాంక్‌కు సంబంధించి గురువారం ఆ వార్డు కౌన్సిలర్ రేష్మపర్వీన్ మరమ్మతులు చేయించారు. వార్డు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మతు పనులు చేయించారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తాడిపత్రి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో గురువారం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, మండల కార్యదర్శి నాగ రంగయ్య ఏఐటియుసి అంగన్‌వాడి యూనియన్ నాయకులు జ్యోతిలత, నాగేశ్వరి, శంకరమ్మ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు పరచి, ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసి, నిధులలో కోత విధించి కార్మికులకు, వ్యవసాయ కూలీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం నోరు విప్పకుండా రాష్ట్రంలో తిరుపతి లడ్డుపై చర్చించుకోవడమే రాజకీయ నాయకులకు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, నాగేంద్ర, రమణ, రంగస్వామి, ఏఐటియుసి అంగన్‌వాడి టీచర్లు మల్లేశ్వరి, రాజేశ్వరి, శివలక్ష్మి, రమాదేవి, విజయలక్ష్మి, చంద్రకళ, రాజేశ్వరి, జయనాభి, ఆయా నిర్మల, తదితర మండలాల అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఈనెల 15 లోపు ఇంటి పన్నులు చెల్లించండి

### - ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శశికళ

**యాడికి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

యాడికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లోని గృహ వినియోగదారులు ఈనెల 15వ తేదీలోపు ఇంటి పన్నులు చెల్లించాలని గురువారం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శశికళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఇంటి పన్నులు ఓ మోస్తారుగా వసూలు అవుతున్నట్లు అయితే యాడికి గ్రామపంచాయతీలో ఇంటి పన్నులు వసూలు చేయడంలో వెనకబడినట్లు ఇందుకోసం నూతనంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ సిబ్బందికి గుర్తింపు కార్డులను కూడా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. గృహ వినియోగదారులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జె.సి ప్రభాకర్‌రెడ్డి



**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌ను తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గంలోని పలు సమస్యలపె జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో జె.సి ప్రభాకర్‌రెడ్డి చర్చించినట్లు తెలిసింది.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ← జె.సి ప్రభాకర్‌రెడ్డి

## శేషవాహనంపై విహరించిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి గురువారం రాత్రి శేష వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనము, శాంతికుంభ ఆవాహన, గణపతిహోమము. మేధా దక్షిణామూర్తి మూల మంత్ర హవనము, పరివారదేవతా హోమాలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారు, అమ్మవారు వాసుకివాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారు శేషవాహనంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## 14న మైనారిటీ సమావేశం



ఆహ్వానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఈ నెల 14వ తేదీ శనివారం తాడిపత్రి పట్టణంలోని దివాకర్ ఆడిటోరియం పక్కన తాడిపత్రి వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో మైనారిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తెలిపారు. వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన తాడిపత్రి పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లింలను మైనార్టీల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని, ముస్లిం సమస్యలపై వారికి వివరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ముస్లింలు తరలిరావాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డ్‌కు వున్న ఆస్తులు, సంవత్సరానికి వస్తున్న ఆదాయం గురించి ఈ సమావేశంలో వివరిస్తారని పేర్కొన్నారు. ముస్లింల అభ్యున్నతి కోరే ముస్లిం మైనారిటీ సోదరులు అందరు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలియజేశారు.

## ఘనంగా సిద్ధిబాష గంధం వేడుకలు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



దర్గాను అలంకరించిన దృశ్యం

పట్టణంలోని హజరత్ సిద్ధిబాష దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం గంధం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున ముస్లింసోదరులు దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు సందర్భంగా దర్గాతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉరుసు, శనివారం జియారత్ నిర్వహించనున్నారు. ఉరుసు సందర్భంగా పట్టణ సిఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో దర్గా వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నగలు చోరి



కిటికీని ధ్వంసం చేసి ఇంట్లోకి చొరబడి దుండగులు

**నల్లచెరువు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రత్నాలపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు మేరకు. అల్లు గుండు గ్రామ సర్పంచ్ అయిన రాజేశ్వరి కోడలు డెలివరీ అయినందున బెంగళూరుకు వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన గుర్తుతెలియని దుండగులు కిటికీ కడ్డీలను తొలగించి ఇంట్లోకి చొరబడి ఇంట్లోని చెవి దిద్దులు, రెండు ఉంగరాలు, వెండి మొలతాడు తోపాటు 16,000 నగదు దోచుకెళ్లారు తెలిపారు స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై మక్బుల్ భాషకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని వారు పరిశీలించారు. చోరీకి గల వివరాలు చేపడుతున్నారు.

చోరీకి గల ఘటనా స్థలానికి పరిశీలిస్తున్న ఎస్సై మక్బూల్ బాషా →



## క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు (ఊబరైజేషన్) పై రైతులకు అవగాహన



రైతులకు ఊబరైజేషన్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండలం, వెలిచెలమల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు పి.వేణుగోపాల్ పొలంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా నీటి యాజమాన్యం, పురుగు మందులు, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం కిసాన్ డ్రోన్ ఊబరైజేషన్ పై రైతులకు అవగాహన కార్యక్రమంపై నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ఊబరైజేషన్‌లో భాగంగా రైతులు ఓలా, ఊబర్, రాపిడో మాదిరిగా వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్, ట్రాక్టర్లు, మిగతా యంత్ర పరికరాలు కూడా ఆన్‌లైన్‌బుక్ చేసుకుని వారికి తగిన సమయంలో వాటిని బాడుగకు వాడుకోవచ్చు అని అన్నారు. ముఖ్యంగా రైతు సోదరులు ఊబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని, రైతు వారి పేరు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, రైతు వివరాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయితే ఓటిపి వస్తుందని, ఓటిపి వచ్చిన తర్వాత లాగిన్ అయితే అక్కడ అందుబాటులో ఉన్న పరికరాలు, వివరాలు కనిపిస్తాయని, ఆ పరికరాలను నమోదు చేసుకున్నట్లయితే సంబంధిత పరికరాలు ఉన్న యజమానికి మెసేజ్ వెళుతుంది. వాళ్లు ఒకే చేసినట్లయితే వీళ్లకు యాక్సెప్ట్ అయినట్లు మెసేజ్ వస్తుందని తెలియజేశారు. వాళ్లు నిర్దేశించిన సమయం ప్రకారం వచ్చి వాళ్ళు చెప్పిన పని డ్రోన్ అయితే స్ప్రేయింగ్ చేయడం, ట్రాక్టర్లు, మిగతా పరికరాలు పొలం దున్నటం వంటి పనులు సకాలంలో చేయడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కిసాన్ డ్రోన్స్, యంత్ర పరికరాలను వారికి కావలసిన సమయంలో తక్కువ ధరకు బాడుగకు పొంది, పెట్టుబడి తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు, రైతు సేవా కేంద్ర సిబ్బంది రాధ, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేయాలి

### - అఖిలపక్ష కార్మిక సంఘాలు



రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్ష కార్మికులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు డివిజన్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ....బ్రిటీష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లుగా మారు ్ప చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. లేబర్ కోడ్ల అమలు జరిగితే ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులన్నీ కోల్పోవడే కాకుండా కార్మికులు బానిసలుగా మారుతారన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు, సమ్మె చేసే హక్కు, జీతభతా ్యలు అడిగే హక్కు, కనీస వేతనాలు పొందే హక్కు, ఉద్యోగ భద్రత వంటివి కోల్పోతారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథం కూలీల పొట్ట కొట్టేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని విబీజి రాంజీ పథకంగా మార్చిందన్నారు. కేంద్రంలోని మోది ప్రభుత ్వం కార్పోరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించి లేబర్ కోడ్లును తీసుకువచ్చాడని విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలు ఆపాలని డిమాండ్ చేశారు. అమలు ఆపకపోతే ఉద్యమాల్ని మరింత ఉధృతం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు రామునాయుడు, దేరంగుల రమణ, రామో ్మహన్ నాయుడు, నాగరాజు, స్వచ్ఛ భారత్ కార్మికులు అంజినప్ప, నిర్మలమ్మ, గంగాదేవి, కమలమ్మ, జయమ్మ, భవన నిర్మాణ కార్మికులులతో పాటు పలు కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

## తపాలా సేవలు విస్తరించండి



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

యల్లనూరులోని తపాల శాఖ కార్యాలయంలో ఏఎస్‌పి ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో తపాలా శాఖ ఉద్యోగులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖలోని వివిధ రకాల పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఉద్యోగి తపాలా శాఖలోని ఇన్సూరెన్స్‌ల గురించి, సుకన్య సమృద్ధి, ఆర్.డి, ఎస్‌బి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సబ్ డివిజనల్ అధికారి రమేష్‌రెడ్డి, సబ్ పోస్టుమాస్టర్ రాముడు, మెయిల్ వర్స్ నాగరాజు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు 537.165 మెట్రిక్ టన్నుల యూరియా

### - ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ప్రసన్నాయపల్లి కి స్పిక్ కంపెనీ కి చెందిన యూరియా 537.165 మెట్రిక్ టన్నులు,డీఏపి 359.4 మెట్రిక్ టన్నులు,20:20:0:13 కాంప్లెక్స్, 397.6 మరియు 10:26:25 కాంప్లెక్స్ 397.6 మెట్రిక్ టన్నులు వచ్చిందని ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలియజేశారు.ఈ ఎరువు ల ను జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.



యూరియా స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తున్న ఏడిఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యూ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు




కలెక్టర్‌తో చిన్నారి ఆదిలక్ష్మి మరియు మహేష్

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

గురువారం నాడు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను మిషన్ న్యూ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.బి.మహేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈయనతోపాటు కూచిపూడి నృత్యములో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎన్నో అవార్డులు పొందిన చిన్నారి ఆధ్యాలక్ష్మి ఉన్నారు. వర్తి వెల్నెస్ ఫౌండేషన్ నుండి ప్రెస్టీజియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఆదిలక్ష్మి సర్టిఫికెట్‌ను జిల్లా కలెక్టర్ నుండి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు,కుటుంబసభ్యులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



పదోన్నతి ఫైల్ ను పరిశీలిస్తున్న డిపిఓ

ఉమ్మడి అనంత పురం జిల్లా లో డీపీఓ ఆఫీస్, డీఎల్పీఓ ఆఫీస్ యూనిట్ నుండి 2 జూనియర్ అసిస్టెంట్ లకు సీనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతి, అలాగే పంచాయతీ కార్యదర్శి గ్రేడ్4 నుంచి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్3 పంచాయతీ కార్యదర్శులుగా 5 మందికి పదోన్నతి కల్పించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్4 నుంచి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్3 గా 5 మంది కి పదోన్నతి కల్పించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి టీ.నాగరాజనాయుడు తెలిపారు. త్వరలోనే వీరికి పంచాయతీలు కేటాయిస్తామన్నారు.

## మోసగించిన కేసులో నిందితుడు అరెస్ట్

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

తక్కువ ధరకు బంగారు ఇప్పిస్తామని చెప్పి పలువురిని మోసగించిన కేసులో ఆరీఫ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ ఆరోహణరావు పేర్కొన్నారు. మెయిన్‌బజార్‌లో ఓ బంగారం దుకాణం నిర్వహిస్తున్న ఆరీఫ్ అనే వ్యక్తి లక్ష రూపాయలకు ప్రతి నెల మూడు రూపాయలు వడ్డీతో డబ్బులు ఇస్తానని చెప్పి దాదాపు 10 కోట్ల రూపాయలు పైగా వసూలు చేసుకుని డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి తట్టుకోలేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లాడు. పోలీసులకు సమాచారం రావడంతో ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా చాలామంది బాధితులు తమ వద్ద నుంచి ఆరీఫ్ డబ్బులు వసూలు చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరీఫ్ వద్ద నుండి 12 తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె

**తాడిమర్రి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)**



తాడిమర్రి బస్టాండ్లో సమ్మె నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొట్టి కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని సామాన్యుల నడ్డి విరిచే విధంగా నల్ల చట్టాలను అమలు చేసి తీరని అన్యాయం చేస్తోందని మండల సిఐటియు నాయకులు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో సిఐటియు, సిపిఎం, కాంగ్రెస్, పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దేశవ్యాప్తంగా ఇచ్చిన బందు పిలుపుమేరకు సిఐటియు నారాయణ ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశ వర్కర్లు సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ మరియు జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాళ్లకాటమయ్య తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నభారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రైతులకు వ్యతిరేకంగా నాలుగు నల్ల చట్టాలను అమలు చేస్తున్నారని వాటిని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కాటమయ్య సిఐటియు మండల కార్యదర్శి నారాయణ సిపిఎం మండల కన్వీనర్ ఏకపాదంపల్లి పోతలయ్య సిఐటియు మండల అధ్యక్షురాలు భారతి రైతు సంఘం ట్రెజర్ రామలింగారెడ్డి తాగునీటి సంఘం కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఆశ వర్కర్ల కార్యదర్శి ఆదెమ్మ అంగన్వాడి కార్యదర్శి జయలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని ఎన్డీఏ ప్రభుత్వం

**పావగడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేటర్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని సిఐటియు నాయకులు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ యాక్ట్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పావగడలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్మిక సంఘాలు స్థానిక పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తున్నదని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తాలూకాలోని రైత, కర్షక, కార్మిక, వివిధ సంఘ సంస్థల పదాధికారులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మిక సంఘాలు

06ATP27_06ATP27.qxd 12-02-2026 PM 10:34 Page 1



## అమెరికా, యూరప్‌తో ఫ్రీ ట్రేడ్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

**- బీజేపీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయే ఫ్రీ ట్రేడ్ ఒప్పందం**
**- దేశ వ్యాప్త సమ్మెలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు**



ఉరవకొండలో సమ్మె నిర్వహిస్తున్న సీపీఎం, అనుబంధ సంఘాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సమ్మెలో పాల్గొన్న ఏపీఎన్‌జీజీవో నాయకులు

అమెరికా, యూరప్‌తో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాల్సిందేనని సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం ఉదయం స్థానిక గవిమఠం వద్ద నుండి సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలు రైతు, అంగన్‌వాడీ, ఏపీఎన్‌జీవో సంఘాలతో కలిసి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కవితా హోటల్ సర్కిల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పార్టీ అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షులు జి.విరుపాక్షి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి చేసుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందం అమలైతే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకం లేకుండా పెద్దఎత్తున దేశంలోకి దిగుమతి అవుతాయన్నారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50శాతం రాయితీ ఇస్తోందని మన దేశంలో కేవలం 3శాతం మాత్రమే లభిస్తోందన్నారు. 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయ రంగం దేశంలో చతికిలబడిందన్నారు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై 18శాతం పన్నులు ఆ దేశం విధిస్తోందని వాపోయారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, పద్మజ, పారిజాత, రామాంజినమ్మ, మునెమ్మ, రంగమ్మ, ప్రజా సంఘాల నాయకులు తిమ్మయ్య, కరీంసాబ్, రాధాకృష్ణ, వీరప్ప, వెంకటేష్, జ్ఞానమూర్తి, శీనప్ప, సిద్దప్ప, గౌరయ్య, సంజప్ప, గోవిందు, నాగేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సమ్మెకు ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ సంఘీభావం :**

దేశ వ్యాప్త సమ్మెకు ఉరవకొండ తాలుకా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ మద్దతు తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొంది. ఏఐఎస్‌జీఈఎఫ్ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొన్న ఏపీఎన్‌జీవో ఉరవకొండ తాలుకా అధ్యక్షులు యం.భాస్కర్‌బాబు, ప్రధాన కార్యదర్శి పి.గురుప్రసాద్ మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాలు రద్దు చేయాలని, వేతన సవరణ చేపట్టాలని, పీఎఫ్ఆర్‌డీఏ చట్టం రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగుల నియమితీకరణ చేపట్టాలని, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు చేయాలని, పీఎస్యూలు , సొసైటీలకు 62 ఏళ్ల పదవి విరమణ అమలు చేయాలని, సీపీఎస్ ఉద్యోగుల కోసం మెమో-57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీజీవో సంఘం ఉపాధ్యక్షులు జి.అశ్వర్థనారాయణ, దేవరకొండ ప్రసాద్, పర్వతప్ప, కోశాధికారి ధన శేఖర్, కార్యదర్శులు ప్రసాద్‌రావు, విజయ్‌కుమార్, అరుణమ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదవండి.. మంచి మార్కులు సాధించండి



10వ తరగతి విద్యార్థులకు సూచనలిస్తున్న అధికారులు

రామగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అధికారులు సూచించారు. గురువారం మండలం లోని పేరూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అధికారులు, ఉపాధ్యాయులు కలిసి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని చైతన్య పరిచారు. చిన్నచిన్న గొడవలు పడకుండా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని చదువుకోవాలన్నారు. చక్కగా చదువుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం అరవింద్ పాల్గొన్నారు.

## చెరువు మట్టిని అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవ్..!

**- తహాశీల్దారు తహాశీల్దారు సుబ్బారావు**

అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అగళి మండలంలో అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహాశీల్దారు సుబ్బారావు అన్నారు. రైతులు తమకు అవసరమైన మట్టిని పొలాలకు తోలుకోవాలన్నా తప్పనిసరిగా ఇరిగేషన్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్బడి ముబ్బడిగా చెరువు మట్టిని తవ్వుతున్నారని, అంతేకాక కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహాశీల్దారు సుబ్బారావు హెచ్చరించారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కోటి సుధకు ఘన సన్మానం

తాడిమర్రి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



కోటి సుధను సన్మానిస్తున్న మండల బిజెపి నాయకులు

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమితులైన బత్తలపల్లి జడ్పీటీసీ కోటి సుధను మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు గంగులప్ప, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామాంజనేయులు తదితరులు బత్తలపల్లికి తరలి వెళ్లి ఆమెను దృశ్యాలువతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవర రామ్మోహన్ మాట్లాడుతూ బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన బత్తలపల్లి జెడ్పిటిసి కోటి సుధను రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా నియమించడం అభినందనీయమని అన్నారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని బడుగు బలహీన వర్గాలకు బిజెపి లోనే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు.

## ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిద్దాం ..

**మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు..**
**గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయండి..**
**వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్**

అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దృశ్యం

మండల పరిధి లోని వలస గ్రామం లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్, స్థానిక సర్పంచ్ వైకాపా నాయకుడు జితేంద్ర, పంచాయతీ వైకాపా కన్వీనర్ నాగేంద్రప్పల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా రాష్ట్రసంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్‌వాగేష్, మండల పరిశీలకులు టీశ్రీరాములు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా వైకాపారాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గ్రామస్థాయిలో ప్రతి నాయకుడు కార్యకర్త తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇచ్చి ఏ ఒక్కటిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ప్రతిసారి టిడిపి అధికారంలోకి రావడానికి చంద్ర బాబు ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వారు గుర్తుచేశారు. చంద్రబాబు చేసేపనులను కొన్ని మీడియా సంస్థలు భూతద్దంలో చూపిస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో జగనన్న సీఎం అయ్యేదాకా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సైనికుల పనిచేయాలని సూచించారు. జగన్ సీఎం అయిన వెంటనే 2.0 అధికారం ఎలా ఉంటుందో తెలుస్తుందని,ఇప్పుడు రెడ్‌బుక్కు రాజ్యాంగం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కేంద్రంలో మండల స్థాయిలో అనుబంధ కమిటీలు ఏర్పాటుచేసి పార్టీబలోపేతానికి కృషిచేయాలని వారు కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు. దీనితోపాటు వైసీపీ కార్యకర్తలకు బీమా సౌకర్యం అమలు చేసినట్లు పేర్కొన్నారు . దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే డిజిటల్ ఐడెంటి కార్డు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న,ఎంపీపీ ఈరన్న, గ్రామపంచాయతీ వైకాపా సీనియర్ నాయకులు వీరప సముద్రం నరసింహమూర్తి, మను, నరసింహమూర్తి, శివలింగప్ప, దాసన్న, నరసింహమూర్తి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బానిసలుగా మార్చే లేబర్ కోడ్" మాకు వద్దు


**కేంద్రం వైఖరి మారకపోతే ఉద్యమిస్తాం**
**సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన**

పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్" మాకు వద్దు అంటూ సిఐటియు ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడును తక్షణమే రద్దు చేయాలని డి ఆర్ డి ఏ కార్యాలయం నుండి గణేష్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలనీ మానవహారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్‌ల ప్రయోజనాల కొరకే కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్ ను తీసుకువచ్చిందన్నారు. బ్రిటిష్ కాలంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసల్లాగా మారతారని, సంఘం పెట్టుకునేహక్కు, సమ్మెచేసే హక్కు, జీతభత్యాలు అడిగే హక్కు, కనీసవేతనాలు పొందే హక్కు, ఉద్యోగ భద్రత వంటివి కోల్పోతారన్నారు. లేబర్ కోడ్స్ అమలు ఆపకపోతే కార్మిక వర్గం మరింత ఉధృతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వి బి జి రాంజీ పథకం గ్రామీణ ఉపాధి హామీ కూలీల కడుపు కొట్టే విధంగా ఉందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, యూనియన్ నాయకులు, సుజాత, రంగమ్మ, మణిమాల, షర్మిల, అనిత, మంగమ్మ, క్రిష్టమ్మ, ప్రభావతి, భారతి, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్నకృష్ణమ్మా, మంజుల, రాధ, అనూష, శ్రావణి, స్రవంతి, లక్ష్మీనరసమ్మ, జ్యోతి,సునీత. భాగ్యమ్మ. మున్సిపల్ నాయకులు నాగార్జున, రామయ్య, గోవింద్, పెద్దన్న, నరసింహులు, సోడా వెంకటేష్, రాజు, నారాయణ, నరసింహులు, ఇంజినీరింగ్ యూనియన్ నాయకులు రమేష్ రమణ, నాగేంద్ర, పుడా, యూనియన్ నాయకులు పోతలయ్య, నాగరాజు, నాగభూషణ, ఎన్ జి జి ఓ ఎస్ యూనియన్ నాయకులు రామమోహన్, దేవేంద్ర, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ, పోతురాజు, పుట్ల గంగాధర్, పిఎస్ ఈ ఎస్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, ఆదినారాయణ, రవి, సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మినారాయణ, సీఐటీయు జిల్లా కార్యదర్శులు పైపల్లి గంగాధర్, అంకె ముత్యాలు, రైతు సంఘం నాయకులు బ్యాల్ల అంజి, కళాకారుల సంఘం నాయకులు నాగరాజు, విద్యార్థి సంఘం యూనియన్ నాయకులు పవన్, వ్యకాస, యూనియన్ నాయకులు, రమాదేవి, హేమలత ఐద్వాసంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, శబానా, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కి ఘన సన్మానం

పెనుకొండ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన సీనియర్ న్యాయవాది గోపాల కృష్ణను పెనుకొండ కోర్టు ప్రాంగణము నందు న్యాయవాదులు గురువారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులు అయిన సీనియర్ న్యాయవాది గోపాలకృష్ణ పెనుకొండ కోర్టుకు తన విధి నిర్వహణలో భాగంగా పెనుకొండకు రావడంతో పెనుకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ లక్ష్మినారాయణ, వైస్ ప్రెసిడెంట్ కురుబ అశ్వర్థ, మాజీ అధ్యక్షులు నాగరాజు, న్యాయవాదులు జావేద్, నాగిరెడ్డి,రవి,గుండాచారి, సుబ్బు,నాగేంద్ర తదితరు లు సన్మానించారు.

## లేబర్ యాక్ట్ ను వెంటనే రద్దుచేయాలి. ఆర్టీసీ డిపో ఎదుట ఈయూ నిరసన

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని లేనిచో భవిష్యత్తులో ఉద్యమం తీవ్రతరం చేస్తామని రీజనల్ నాయకులు బుల్లె ఆదినారాయణ హెచ్చరించారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగుల లేబర్ యాక్ట్ కు వ్యతిరేకంగా ఎర్రబ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ. 29 చట్టాలను నాలుగుకోడ్ లుగా తీసుకొని వచ్చే కార్మికులకు శాపంగా మారిన ఈ చట్టాలను రద్దుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఈయూ డిపో అధ్యక్ష కార్యదర్శులు ముపా తిరువులేశ్ సిసం పూసర్వైజర్ సుధాకర్ రాలేజీ కార్యదరి మల్లికార్జున అధ్యక్షకార్యదర్శులు ముస్తాఫా, తిరుమలేశ్, సిస్టం సూపర్ వైజర్ సుధాకర్, గ్యారేజీ కార్యదర్శి మల్లికార్జున, కోశాదికారి బాబు,వర్కింగ్ ప్రసిడెంట్ రామకృష్ణ, నాయకులు జీఎన్ స్వామి , నజీర్ సాబ్, శంకర్, విశ్రాంత వెల్ఫేర్ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోండి..

**- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల**
**- ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10వ తేదీ లోపు ఆన్లైన్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోండి**
**- మార్చి 25 లాటరీ ద్వారా రిజల్ట్ డీఈవో జీ కృష్ణప్ప**

కొత్తచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



డీఈవో జీ కృష్ణప్ప

ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత నిర్బంధ విద్య 2010 సంవత్సరం ప్రకారం వెనుకబడిన మరియు బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేటు, అన్ ఎడెడ్ పాఠశాలలో (స్టేట్ సిలబస్ సీబీఎస్సీ, ఐసిఎస్సి) సిలబస్ అనుసరించే పాఠశాలలలో ఒకటవ తరగతి లో 25 సీట్లు కేటాయిస్తూ 2026. 27 సంవత్సరానికి ప్రైవేటు, అన్ ఏ డెడ్ పాఠశాలలో అడ్మిషన్ కి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని డిఇఓ జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఫిబ్రవరి మూడో తేదీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 10 తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి రిజిస్ట్రేషన్ చేసుకున్న పోర్టల్ ను 20వ తేదీ ఓపెన్ చేయబడును, మార్చి 25వ తేదీ మొదటి రౌండ్ రిజల్ట్ ఓపెన్ చేయబడును, అడ్మిషన్ కన్ఫర్మేన విద్యార్థులు మార్చ్25వ తేదీ అడ్మిషన్ పొందవలెను ఏప్రిల్13 వ తేదీ నుంచి ఏప్రిల్ 24 స్కూల్ యాక్టివిటీ లో పాల్గొనాలి మొత్తం 25 సీట్లలో..వెనకబడిన సమూహాలకు..05 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్ టి లకు 04 శాతం ఇతరులు కలిగి ఉన్న బలహీన వర్గాలు 06 శాతం దరఖాస్తు చేసుకునే విధానం..ప్రైవేటు పాఠశాలలలో ఒకటో తరగతి అడ్మిషన్ కొరకు సంరక్షకులు లేదా తల్లిదండ్రులు పాఠశాల విద్యా డైరెక్టర్ రూపొందించిన ఆన్లైన్ పోర్టల్ https://csc.gov.in సందర్శించి స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చు లేదా సంబంధిత పాఠశాల హెచ్‌ఎం, ప్రిన్సిపాల్ ఎంఈఓ, సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తులను ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ లోపు ఆన్లైన్లో సమర్పించవలెను

## మడకశిర నియోజక వర్గానికి 29 మోటారు పంపుసెట్లు

మడకశిర ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



మోటారుపంపు సెట్లతో తెలుగుదేశం పార్టీ నాయకులు

నియోజకవర్గం లో నీటి సమస్య చాలా రోజులు గా ఉంది దానిని నివారించడానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లో 200 వందల బోర్లు వేయడం జరిగిందని రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప తెలిపారు. అదే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా శాసనసభ్యులు ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ప్రభుత్వంతో మాట్లాడి ఒకే సారి నియోజకవర్గం వ్యాప్తంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 29 మోటారు పంపు సెట్ల ను మడకశిరకు తెప్పించారు. మోటారు పంపు సెట్లు వచ్చిన సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఐచర్ వాహనం లో వచ్చిన పంపు సెట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయా గ్రామాలకు పంపించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మి నారాయణ, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, కన్వినర్ కల్లు మర్రి నాగరాజు, మారుతీ రెడ్డి, శ్రీనాథ్, డీలర్ చంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఎం.లక్ష్మీదేవి

గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మీదేవి

గుంతకల్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఎం.లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన నయీమ్ అహ్మద్ కర్నూల్ జిల్లా ఆదోని మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. దీంతో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పారిశుద్ధ్యం, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమెకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## విధులకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయునిపై.. డిఈఓకు... నివేదిక పంపిన ఎంఈఓ..

**మూడు బావుల పాఠశాలకు సిఆర్ఎంటి నియామకం**

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**

విధులకు డుమ్మా కొట్టి సొంత పనులపై ధర్మవరం మండలం సీసీ కొత్తకోట ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయునిపై ఎంఈఓ చర్యలు చేపట్టారు. అలాగే మూడు బావుల ప్రాథమిక పాఠశాల మూసివేత పై హుటాహుటిన అక్కడ తాత్కాలికంగా ఉపాధ్యాయుని నియమించారు. గురువారం ప్రభాతవార్త లో నవ్విపోదురు గాక నాకేమీ.. సిగ్గు ఉపాధ్యాయుడా మజాకా..! కథనానికి ఎంఈఓ స్పందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజేశ్వరి దేవి వార్తలో ప్రచురితమైన వార్తకు హుటాహుటిన స్పందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సిసి కోట ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు విధులకు డుమ్మా కొట్టి ధర్మవరం మండలం కు సొంత పనులపై వెళ్లిన అంశంపై సమగ్రంగా విచారణ జరిపేమన్నారు. ఆ విచారణలో వెల్లడైన నివేదికను శ్రీ సత్య సాయి జిల్లా డీఈఓ కు నివేదిక పంపడం జరిగిందన్నారు. అలాగే మూడు బావుల ప్రాథమిక పాఠశాలకు తాత్కాలికంగా సిఆర్ఎంటి నీ నియమించి పాఠశాల తెరిచి విద్యార్థులకు విద్యాబోధన చేయించమన్నారు.

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్

**సమ్మెలో పాల్గొన్న సిపిఎం, సిఐటియు, కాంగ్రెస్ నాయకులు**

కనగానపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



తహసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నాయకులు.

లేబర్ కోడ్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మె లో భాగంగా మండల కేంద్రంలో గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సిపిఎం, కాంగ్రెస్, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో మూసి వేయించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్ ను రద్దు చేయాలని అలాగే కనీస వేతనం 30వేలు ఇవ్వాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి 200 రోజులు పని దినాలు పెంచాలని కనీసం రోజుకు రూ. 500 వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బిల్లే ముత్యాలు, అంగన్వాడీ వర్క్స్ హెల్పలర్స్ యూనియన్ నాయకురాళ్ళు లక్ష్మదేవి, చాముండి, రమణమ్మ వరాలమ్మ, శ్రీ దేవి, జమీబా, ఆశ వర్క్స్ యూనియన్ నాయకురాలు చద్రకళ, ముత్యాలమ్మ, అరుణ, రమాదేవి, సిఐటియు నాయకులు మంజునాథ్, ఓబుళపతి, రైతులు పాల్గొన్నారు.

## గవిమఠాన్ని సందర్శించిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

**- సిద్దేశ్వరస్వామి ఆలయంలో పూజలు, పీఠాధిపతి నుంచి ఆశీర్వచనాలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గవి సిద్దేశ్వరస్వామిను దర్శించుకొంటున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు



పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి ఆశీర్వచనాలు తీసుకొంటున్న పయ్యావుల శ్రీనివాసులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు బుధవారం రాత్రి ఉరవకొండ పట్టణం లోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానాన్ని సందర్శించారు. ఆయన మఠానికి చేరుకోగానే మఠం దేవాదాయశాఖ కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. తొలుత గవిసిద్దేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించిన ఆయన మఠం తొలి పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్ర స్వామి జీవసమాధిను దర్శించుకున్నారు. అనంతరం గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆశీర్వచనాలు పొందారు. ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను మఠం సిబ్బంది పయ్యావుల శ్రీనివాసులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, త్రివేణి భీమన్న, నీలకంఠ, మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపినాథ్, మధు, అర్చకుడు విరుపాక్షిస్వామి తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

సిపిఎం అనుబంధ సంస్థ సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గురువారం విజయవంత మైంది. సీఐటీయూ జాతీయకమిటి పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సీఐటీయూ, రైతుసంఘం, చేనేత కార్మిక సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ప్రదానకార్యదర్శి జంగాలపల్లిపెద్దన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ఖాన్లు మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబరికోడ్లు రద్దుచేయాలని, 29 కార్మికచట్టాలను అమలుచేయాలని, నూతన ఉపాదిచట్టం పథకాన్ని రద్దుచేయాలని, ఉపాదిహామీ పథకం కొనసాగించాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో ఏపీచేనేత కార్మికసంఘం జిల్లా నాయకులు ఎస్చ్ బాషా, రైతుసంఘం నాయకులు మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శినాగార్జున, పీఎస్ యూ రాష్ట్రఅధ్యక్షులు మంజుల నరేంద్ర కాంగ్రెస్ నాయకులు తుంపర్తిపరమేష్, సీఐటీయూ నాయకులు ఎల్ ఆదినారాయణ, జేవీరమణి, రఫీ, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## వానవోలుకు వన్నె తెచ్చిన విజేతలకు అభినందన మాలలు

**- గ్రూప్-1,2లో వానవోలు, గుంటిపల్లి నుంచి రాష్ట్రస్థాయి పదవులు - ఆ ఇద్దరి విజేతలకు పంచాయతీ గ్రామ ప్రజలచే...వానవోలులో అభినందన సభ**

గోరంట్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గ్రూప్-1 టాపర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు





గ్రామీణ ప్రాంత విజేతలు

పుట్టింది మారుమూల గ్రామం, పెరిగింది రైతు కుటుంబంలో అయితే ఎక్కడ పుడితే ఏముంది మనసు పెట్టుకున్న గోల్ సాధించడమే లక్ష్యం అనుకున్న ఆ ఇద్దరు తన గోల్‌ను సాధిస్తూ ఇటీవల విడుదలైన గ్రూప్-1, గ్రూప్-2లో తమ సత్తా చాటుతూ గోరంట్ల మండలం వానవోలు గ్రామానికి చెందిన గాండ్ల రంగనాథం, కృష్ణమ్మల కుమార్తె దివ్యశ్రీ ఏకంగా డిఎస్‌పిగా ఎంపిక కావడం, అలాగే ఇదే పంచాయతీలోని మారుమూల గుంటిపల్లి గ్రామానికి చెందిన సిరగం రాజ్యలక్ష్మి, సిరగం రామిరెడ్డి కుమారుడు తేజస్‌రెడ్డి గ్రూప్-2లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఉద్యోగాలు పొంది సొంత ప్రాంతానికి వన్నె తెచ్చిన విజేతలుగా మిగలడం మా ప్రాంతానికి గర్వకారణంగా ఉందని స్థానికులు ఆ విజేతలకు జేజేలు పలుకుతూ వానవోలు గ్రామంలో వారిని గురువారం ఊరేగించారు. అనంతరం గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఇందులో భాగంగా వానవోలు గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ పెద్దలు అవ్వశేషయ్య, ఈనాడుమహేష్, బిజెపి రామచంద్ర రావు, గుంటిపల్లి లక్ష్మినారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కానగ శ్రీనివాసులు, గాజుల వెంకటేష్, మాజీ డీలర్ గోపాల్‌సింగ్, మాజీ ఎంపిటిసి జిలాన్, ఎద్దుల రవి తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో పెద్దఎత్తున అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం వక్తలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన ఆ ఇద్దరు విద్యార్థులు మారుమూల గ్రామాల్లో పుట్టినప్పటికీ ఆ పల్లెలకు వన్నె తెచ్చే విధంగా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని విజేతలతో పాటు వారి తల్లిదండ్రులను స్థానిక పెద్దలు అభినందనలతో ముంచేత్తారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఎగువపేట నుంచి దిగువపేట వరకు విజేతలను అభినందిస్తూ వారి ఫోటోలతో కూడిన బ్యానర్లతో గ్రామ వీధుల్లో పెద్దఎత్తున పంచాయతీ గ్రామ ప్రజలు ర్యాలీ నిర్వహించడం విశేషం. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో గ్రూప్-1, గ్రూప్-2లో విజేతలైన దివ్యశ్రీ,తేజస్‌రెడ్డిలను గ్రామప్రముఖులు శాలువాలు,పూలమాలలతో సన్మానించి అభినందించా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించండి

**- సర్పంచ్, పరిపాలన అధికారికు విన్నవించిన ఎస్సీ మాదిగలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సర్పంచ్, పరిపాలన అధికారికు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాన్ని కేటాయించాలని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్లరవి, వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, మీనుగ రవి, సంఘం సభ్యులు ఎం.వరప్రసాద్, ఎం.పెద్దన్న కోరారు. గురువారం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత. పారిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఎస్సీలు మాదిగలు వివాహాది శుభకార్యాలు చేసుకోవడానికి ఎలాంటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని వివరించారు.

**ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించండి :**

పట్టణంలో ఎస్సీ మాలకమ్యూనిటీ నిర్మాణానికి పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం 30 సెంట్లు కేటాయించాలని జై భీమ్ యువజన సంఘం కోరింది. పట్టణంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం సంఘం ప్రతినిధులు సర్పంచ్ మీనుగ లలిత, పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీకు వినతిప త్రం అందించారు. పట్టణం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు మాల కులస్తులకు ఎలాంటి కమ్యూనిటీ హాల్ లేదని ఈ విషయాన్ని పరిగణిలోకి తీసుకొని స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు ఎం.తమ్మన్న, అధ్యక్షులు ఎం.లేపాక్షి, ఉపాధ్యక్షులు ఎం.సోమశేఖర్, కార్యదర్శి ఎం.ఎం.రాజేష్, సభ్యులు ఎం.మల్లేష్, ఎం.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పందులను ఊరికి దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోండి

**-సర్పంచ్, పరిపాలన అధికారికు విన్నవించిన వార్డు సభ్యులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సర్పంచ్ మీనుగ లలిత, పరిపాలన అధికారి మహమ్మద్ రఫీకు వినతిపత్రం అందిస్తున్న వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్

ఉరవకొండ పట్టణంలో పందుల సంచారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు వడుతున్నారని వాటిని ఊరికి దూరంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, వి.మల్లికార్జున, ఎం.రవి, డి.శర్మస్‌కోరారు. గురువారం పట్టణంలోని మేజర్‌గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగలలిత, పరిపాలనఅధికారి షేక్ మహమ్మద్ రఫీకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఏవిధిలోచూసినా పందులుగుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయని తద్వారా, ఈగలు, దోమల సమస్య అధికమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే పందుల యజమానులతో సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేయాలని కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

**- సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె**



ఉరవకొండ క్లాక్‌టవర్ కూడలిలో ఆందోళన చేస్తున్న సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు


ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మె సందర్బంగా గురువారం ఉరవకొండ పట్టణంలో సీపీఐ పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం నుండి క్లాక్ టవర్ కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అక్కడ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, రైతులు, కార్మికులు హక్కుల పరిరక్షణకు సమ్మె నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలే కీలుబొమ్మగా మారి కార్మికులు, కర్షకులు, రైతుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల పెరుగుదలను కట్టడిచేసి నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి మోహన్, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు బసవరాజు, రాజారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, భీమా, ఖాజింధర్, తోపుడుబండ్ల కార్మికుల సంఘం నాయకులు చక్రధర్, గంగాధర్, కార్మిక సంఘం నాయకులు వీరభద్రప్ప, విద్యార్థి, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రేపు దామోదరం సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

**మండల మేవా అధ్యక్షుడు కాచికుంట వెంకటేష్**

అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండల మాల మహానాడు మేవా అధ్యక్షుడు దృశ్యం

అమరాపురం మండలం నుండి మడకశిర నియోజకవర్గ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14 న శనివారం మడకశిర ఆర్డీవో కార్యాలయం సర్కిల్ నందు దేశ చరిత్రలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహావిష్కరణకు అత్యధిక సంఖ్యలో మాల సోదరులు తరలిరావాలని అమరాపురం మాల మహానాడు మేవా మండల అధ్యక్షుడు కాచికుంట వెంకటేష్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో ప్రాథమిక విద్య, కర్నూలులో అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో,1938లో మున్సిపాలిటీ ఉన్నత పాఠశాల ఎస్.ఎస్.ఎల్.సి పూర్తి చేసి జిల్లా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు, వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి న్యాయవాదిగా కూడా పనిచేశారు. అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసి మంత్రిగా అనంతరం ఏఐసిసి అధ్యక్షుడిగా విధులునిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా మాల సమాజానికి చెందిన వ్యక్తి దామోదరం సంజీవయ్య ఎంపికైనట్లు, అదేవిధంగా అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి రిజర్వేషన్ అమలతో పాటు ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి మహనీయుడని ఆయన కొనియాడారు. అలాంటిమహనీయుడి విగ్రహావిష్కరణ రాయలసీమ జిల్లాల్లో ఇక్కడ కూడాలేని విధంగా మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల: 14న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మడకశిర మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాల సోదరులతో పాటు మడకశిర నియోజకవర్గ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటింటి నుంచి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి

**- చెత్త సేకరణ రిక్షాల ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్**



చెత్త సేకరణ రిక్షాలను క్లాప్ సిబ్బందికి అప్పగిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఇంటింటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ సూచించారు. ఉరవకొండ మండలానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సరఫరా అయిన 16 మూడు చక్రాల చెత్త సేకరణ రిక్షాలను గురువారం ఆయన పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద సర్పంచ్ మీనుగలలిత, డిప్యూటీఎంపీడీవో పి.సతీష్‌బాబు, జీఎస్‌డబ్ల్యూవో డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ పంచాయతీ ఇంచార్జ్ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ మండలానికి 16 కొత్త మూడు చక్రాల చెత్త సేకరణ రిక్షాలు సరఫరా కాగా అందులో 8 ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు, ఆమిద్యాల పంచాయతీకు 3, మోపిడి, నింబగల్లు, పెద్దముష్టూరు. రేణుమాకులపల్లి, వెలిగొండ పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. క్లాప్ మిత్రలు, పారిశుద్ధ్య కార్మికులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి వాటిని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలకు తరలించి తడి చెత్తతో వానపాముల ఎరువును తయారు చేసి దాన్ని స్థానికంగానే విక్రయించి పంచాయతీకు ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, పి.శర్మస్, చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, ఎ.ముష్కిన్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు

అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మాజీ మంత్రి, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలను మండలకేంద్రమైన అగళిలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ లోకేష్ మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పని చేసిన రఘువీరారెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్, మాజీ సర్పంచు చిక్క వన్నప్ప, నాయకులు దేవరాజ్,నరసింహయ్య, వన్నేష్,భీమరాజు, నరసప్ప, సన్నప్ప, చిక్కన్న, నాగరాజు, చిక్కప్పయ్య, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన జిల్లా టీచర్ టీం డీఈవో కి ఘనసత్కారం...

**విజేతగా నిలచిన సత్యసాయి టీచర్ టీంను అభినందించిన డిఈఓ**



డీఈవో జీ కృష్ణప్ప ను సత్కరిస్తున్న సత్యసాయి జిల్లా టీచర్స్ టీం ఎంఈఓ వ్యాయామ ఉపాధ్యాయులు దృశ్యం

కొత్తచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్లో పోటీలలో శ్రీ సత్య సాయి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ వెంకటేష్ సూరి ఎంఈవోలు జయచంద్ర సోమశేఖర్ నాయుడు ఉపాధ్యాయ బృందం ఏపీవో చంద్ర తదితరులు గురువారం డీఈఓ కార్యాలయంలో డిఇఓ జి కృష్ణప్ప ను కలశారు ఈసందర్భంగా ఆయనకు పూలమాలలువేసి దుశలవాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో గెలుపొందన టీచర్ టీము సభ్యులను వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు

# ప్రజా వ్యతిరేక చట్టాలను బిజెపి ఉపసంహరించుకోవాలి : సిపిఐ గౌస్ పీర్

కనేకల్లు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపు ఇవ్వగా ఆ పిలుపు లో భాగంగా మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాలు బ్యాంకులు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్ మాట్లాడుతూ కనేకల్ మండల హెడ్ క్వార్టర్ లో ఈరోజు సిపిఐ అనుబంధం ఏఐటీయూసీ కార్మికుల సంఘాలతో అంబేద్కర్ సర్కిల్ నుండి చిన్నపరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ గా పాల్గొని మానవహారంగా ఏర్పడ్డారు. మన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మనదేశంలో నాలుగు నల్ల చట్టాల తెరపైకి తెచ్చిన వాటి నుండి రైతులకు కాంటాక్ట్ బేసిక్ కార్మికులకు నాలుగు నల్లలేబర్ కోడ్లు చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరు కుమ్మక్కై తెరపైకి తెచ్చిన నల్ల చట్టాల నుండి ఉద్యోగులకు భద్రత ఉండదు కార్మికుల శ్రమ దోపిడీ మరి కనీస పనికి కనీసవేతనం 26 వేల రూపాయలు ఇచ్చే అవకాశలు ఉండవుఅన్నారు. కాబట్టి ఆ నల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చెయ్యాలని అన్ని పార్టీలకు పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి వారు మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మండల మండల సహాయ కార్యదర్శి ముళ్ళ శర్మాస్ వలి ఎస్ బషీర్ అహ్మద్ కార్మిక సంఘాల నాయకులు వి తిప్పేస్వామి చందా హుస్సేన్ బళ్ళారి దాదా పీర్ తిప్పేస్వామి లక్ష్మణ్ అన్న నాగరాజ్ ఎర్రి స్వామి ధనంజయ నారాయణ తిమ్మప్ప మహిళా కార్మికులు బి పద్మ బి లలిత సలీమా శాంతమ్మ అనితమ్మ ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ, నిరసన




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల కేంద్రం లో అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు దేశవ్యాప్తం సమ్మెను పిలుపు మేరకు బస్టాండ్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించా రు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలను విధులు చేసేలా చర్య తీసుకున్నారు. వెంటనే దాన్ని 8 గంటలకు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఓవర్ టైం వేతనాన్ని చెల్లించాలన్నారు. వేతనాలుపెంచాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయలో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు యోగానంద, మండల సిఐటియు అధ్యక్షుడు మాబుఖాన్, సి ఆర్ టి యు నాయకులు నాగమణి, అనసూయ, ఆశ వర్కర్లు లక్ష్మక్క, హనుమక్క, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా చట్ట విరుద్ధం...!

**భ్రూణ హత్యలకు పాల్పడితే జైలుకే...!**

ధర్మవరం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న అధికారులు,వైద్య సిబ్బంది

భారతదేశంలో ఆడపిల్లల భ్రూణ హత్యలను నిరోధించడానికి మరియు లింగ నిష్పత్తిని మెరుగుపరచడానికి రూపొందించబడిన కీలకమైన చట్టం పీసి పీ ఎన్ డీ టి అన్నారు ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి మహేష్. ఈ చట్టం అల్ట్రాసౌండ్ లేదా ఇతర పద్ధతుల ద్వారా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిషేధిస్తుందని, మరియు నేరానికి పాల్పడిన వారికి జైలు శిక్ష, జరిమానా రెండు విధించే విధంగా చట్టం పనిచేస్తుందన్నారు.చట్టం యొక్క ముఖ్య అంశాలు పరిశీలిస్తే... లింగ ఎంపిక, ప్రసవానికి ముందు లేదా గర్భధారణకు ముందు (ఐ వి ఎఫ్ ద్వారా) లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని. ఈ చట్టం అన్ని అల్ట్రాసోనోగ్రఫీ క్లినిక్‌లకు వర్తిస్తుందని. అలాంటి క్లినిక్‌లు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందాలని మరియు రికార్డులను పక్కాగా నిర్వహించాలని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసే డాక్టర్లు లేదా సిబ్బందికి జైలు శిక్ష మరియు భారీ జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, దీనికి పాల్పడే వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రచారం ప్రభుత్వ సిబ్బంది చేత చేయించాలని సూచించారు. ఈ చట్టం ఆడపిల్లల హక్కులను కాపాడడంలో మరియు లింగ అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చెన్నారెడ్డి డాక్టర్ నజీర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణి పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ రామ్ లక్ష్మి గారు ఇతర శాఖల అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

# రికార్డ్ అసిస్టెంట్ పై రాయదుర్గం ఎంపిడిఓ కొండయ్య విచారణ

బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో కొండయ్య

మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయం నందు రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎ మహేష్ విధులకు హాజరు కాకుండా గైర్హాజర్ అవడంతో జిల్లా పరిషత్ అధికారికి బ్రహ్మ సముద్రం మండల అధికారి పిర్యాదు చేయడం తో రాయదుర్గం ఎంపిడిఓ యం కొండయ్య విచారణ చేపట్ట డం జరిగింది.ఇందులో భాగంగా సదరుమ మహేష్ బ్రహ్మ సముద్రం మండల పరిషత్ కార్యాలయం నందు 6. 03.2025 నందు రికార్డ్ అసిస్టెంట్ బాధ్యతలు స్వీకరించాడని18 .05.2025. నుండి బ్రహ్మ సముద్రం మండల పరిషత్ కార్యాలయం నందు విధులకు హాజరు కాకుండా గైర్హాజర్ అయినట్టుగా విచారణ అధికారి కార్యాలయం నందు విచారించి కార్యాలయం ముందల అధికారుల చేత స్టేట్ మెంట్ తీసుకొని పై అధికారులకు పంపడం జరిగింది.

# కూలీల నుంచి చిన్నవ్యాపార కార్మికుల వరకు అందరికీ రక్షణ ఈ శ్రమ పథకం

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు

కూలీల నుంచి చిన్న వ్యాపార కార్మికుల వరకు అందరికీ రక్షణ ఈ శ్రమ్ పథకం అని నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. పట్టణంలోని టెక్స్ టైల్స్ దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులతో పాటు అసంఘటిత రంగానికి చెందిన వివిద వృత్తుల్లో శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ కార్డులను గురువారం ఆయనపంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల జీవనభద్రత, ఆర్థికరక్షణ, భవిష్యత్తు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రదానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టితో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఈ శ్రమ్ పథకం కార్మికుల జీవితాల్లో కీలక మార్పు తీసుకువస్తుందన్నారు.ఈకార్డు కేవలం టెక్స్టైల్స్ షాపుల్లో పనిచేసే కార్మికులకేకాకుడా కూలీలు, రైతుకూలీలు, ఆటో డ్రైవర్లు, నిర్మాణకార్మికులు, హెటల్, వర్క్ షాపులు, గృహసేవకులు పనిచేసే కార్మికులు సహా అన్ని అసంఘటిత రంగాలకు చెందిన శ్రామికులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈకార్యక్రమంలో లేబర్‌ఆఫీసర్‌నరేశ్, వ్యాపారసంఘప్రెసిడెంట్ వెంకటేశ్, నాయకులు సలీంబాషా, శేషాద్రి, టీఎంబాష, ధనుంజయ, మురళీ, సుదాకర్ పాల్గొన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ సహకారంతో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. గురువారం నియోజకవర్గవ్యాప్తంగా ఇద్దరు లబ్దిదారులకు రూ.6.26లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, నాయకులు పోతుకుంటరాజు, తాడిమర్రిపోతలయ్య, చిగిచెర్ల అరవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా 25 వేల కోట్ల బకాయిలు చెల్లించండి

**-ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రతిఘటనే**

**-గోరంట్లలో...యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ**



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘం నేతలు

గోరంట్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రతిఘటన తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవరకొండ, శ్రీనివాసులు, రమావత్, రామకృష్ణనాయక్‌లు హెచ్చరించారు. పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం, 29 శాతం మధ్యంతర భృతి చెల్లింపు, పెండింగ్ డిఏలు, అరియర్స్ మంజూరు, సిపిఎస్ విధానం రద్దు తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ ఎదురుగా యుటిఎఫ్ తలపెట్టిన రణభేరి 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారజాతాను ప్రారంభించారు. ఈ జాతాను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రమణయ్య, సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రామకృష్ణనాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గోరంట్ల మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కృష్ణప్ప మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతన సవరణకు కొత్త పిఆర్సి కమిషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. 29 శాతం ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్) వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ వున్న 4 డిఎలు విడుదల చేయాలన్నారు. 25 వేల కోట్ల రూపాయల మేరకు పేరుకుపోయిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానంలోకి తీసుకోవాలని కోరారు. ఈ నెల 17న విజయవాడలో తలపెట్టిన రణభేరి కార్యక్రమానికి పెద్దఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శి నగేష్, గౌరవ అధ్యక్షులు కృష్ణప్రసాద్, ట్రెజరర్ రామకృష్ణ, సీనియర్ నాయకుడు శ్రీధర్‌రావు, రామాంజనేయులు, క్రిష్టప్ప, నరసింహులు, నాగరాజు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని సేవాఘడ్‌లో వెలసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. సేవాలాల్ మహారాజ్ ఈ ప్రాంతంలో బంజారాలకు ఆధ్యాత్మిక బోధనలను గావించి వారిని చైతన్య పరిచారు. దేశంలో బంజారాలకు ఆరాధ్య దైవమైన శ్రీసేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు దేశం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. 13న మహాగణపతిపూజ, పుణ్యాహవాచనం, సహస్రనామార్చన, ప్రత్యేక హారతులు, విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. జగదాంబమాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తారు. జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు గావించింది. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూశాఖ, పోలీస్, ఎక్సైజ్, మున్సిపల్, సమాచార పౌర సంబంధాలశాఖ, ఆర్టీసి, వివిధ శాఖల అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ తదితర ఆర్టీసి డిపోల నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుంతకల్లు డిఎస్‌పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు చర్యలను చేపట్టారు.

# అనుమతులు లేని వైద్యం చేస్తే కఠిన చర్యలు

**జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ చంద్ర నాయక్**

తాడిమర్రి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



ప్రథమ చికిత్స కేంద్రాలలో తనికి నిర్వహిస్తున్న వైద్యాధికారులు

ప్రభుత్వపరంగాఏ విధమైన అర్హత, అనుమతులు లేకుండా కొందరు ఆర్ఎంపీలు క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ చంద్ర నాయక్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్ఎంపి క్లినిక్ లలో చంద్ర నాయక్ తో పాటు డాక్టర్ హరిత, ఆధ్వర్యంలోఆకస్మిక తనిఖీ నిర్వహించి వారి కున్నఅర్హతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల నుఅనుసరించి అన్ని విధాల సర్టిఫికెట్లు ఉన్నవారు మాత్రమే వైద్య సేవలు అందించాలని అలాగే డీఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలని అన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వైద్యం చేస్తే క్లినిక్ లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రామకుమార్, ఎం పి హెచ్ ఎ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డిపల్లి బస్ స్టాప్ వద్ద...కాగానపల్లి వ్యక్తి మృతి

**- గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చోటు చేసుకున్న ప్రమాదంన**

గోరంట్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మృతి చెందిన రమేష్

తన కుటుంబ జీవనం కోసం చేస్తున్న ఉద్యోగంలో ఓవర్ డ్యూటీకి వెళుతూ మార్గమధ్యంలో ప్రమాదానికి గురై ఒకరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయతీ పరిధిలోని కాగానపల్లి గ్రామానికి చెందిన రమేష్ (35) దుర్మరణం పాలయ్యాడు. మృతునికి భార్య లతతో పాటు ఒక ఏడాది వయసు గల కుమారుడు గగన్ ఉన్నాడు. వివరాలు ఇలా వున్నాయి. కాగానపల్లి గ్రామానికి చెందిన రమేష్ గత కొంతకాలంగా చిలమత్తూరు మండలం కోడూరు వద్దగల మేడా ఇంటెక్స్ ప్రవేట్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తూ వస్తున్నాడని అయితే రోజువారి విధి నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం తనకు ఓవర్ డ్యూటీ ఉందని ఇంటి నుంచి తన ద్విచక్రవాహనంలో బయలుదేరి వచ్చాడని మార్గమధ్యంలోని పాపిరెడ్డిపల్లి బస్ స్టాప్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలంలో తీవ్రంగా గాయపడ్డ రమేష్‌ను హుటావుటిన 108లో గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు స్థానిక డాక్టర్ తేజస్విని నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని వాస్తవ విషయాల కోసం దర్యాప్తు ప్రారంభించారు.

